క్లుప్తంగా

ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు..

ఖమ్మంమయూరిసెంటర్: విద్యావ్యవస్థపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, అందుకే ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయకుండా టెట్ పేరిట మరోమారు నిరుద్యోగులు మోసం చేసేందుకు యత్నిస్తున్నారని ఏఐవైఎఫ్ జాతీయ సమితి సభ్యుడు నానబాల రామకృష్ణ ఆరోపించారు. ఎన్నికల ముందు మెగా డీఎస్సీ నిర్వహిస్తామని చెప్పి ఆతర్వాత విస్మరించారని పేర్కొన్నారు. మళ్లీ ఇప్పుడు టెట్ పేరిట ప్రకటనలు ఇవ్వకుండా గతంలో అర్హత సాధించిన వారి కోసం వెంటనే డీఎస్సీ నిర్వహించాలని ఆయన ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు.

'కస్తూర్బా'కు వంట సామగ్రి వితరణ



కూసుమంచి: మండలంలోని కస్తూర్బా పాఠశాలకు కూసుమంచిలోని సాయికిరణ్ ఇంజనీరింగ్ వర్క్స్ అధినేత దండ్యాల లక్ష్మణరావు రూ.16వేల విలువైన గ్రైండర్, మిక్సీతో పాటు ఇతర వంట సామగ్రిని వితరణగా అందజేశారు. శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వాటిని ఎస్‌ఓ అజితకుమారికి అందజేశారు. ఈ సందర్భంగా సిబ్బంది లక్ష్మణరావును సన్మానించారు.

పంచాయతీకి ఫ్రీజర్..

నేలకొండపల్లి: మండలంలోని రాజేశ్వరపురం పంచాయతీకి గ్రామానికి చెందిన పుసులూరి జనార్ధన్‌రావు జ్ఞాపకార్థం కుమార్తె కల్పనా, మనవరాలు స్పందనలు పంచాయతీ కార్యాలయంలో శనివారం ఫ్రీజర్‌ను అందించారు. సర్పంచ్ దండా పుల్లయ్య, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నేడు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

ఖమ్మం వైద్యవిభాగం: లయన్స్ ఇంటర్‌నేషనల్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం ఉదయం 10 గంటలకు గట్టయ్యసెంటర్‌లోని లయన్స్ భవనంలో నిర్వహిస్తున్నట్లు ప్రముఖ వైద్యులు ఏ. రాఘవరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్ష, కార్యదర్శులు కొత్తా సత్యనారాయణరెడ్డి, బైరెడ్డి పుల్లారెడ్డి, కోశాధికారి పెద్దపల్లి సుధాకర్, సభ్యులు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేస్తారన్నారు. సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

దేవాలయ నిర్మాణానికి విరాళం



ఖమ్మంఅర్బన్: నగరంలోని 4వ డివిజన్ కైకొండాయిగూడెం క్రాస్‌రోడ్డు వద్ద ఉన్న శ్రీ అంకమ్మ, మహాలక్ష్మమ్మ, మద్దిరావమ్మ అమ్మవార్ల నూతన దేవాలయ నిర్మాణానికి అన్నెపోగు రాజేష్ - హెప్సీబా దంపతులు రూ.5,116లను శనివారం ఆలయకమిటీకి విరాళంగా అందజేశారు.

నగరంలో సినిమాలు

తిరుమల	రంగబలి
వినోద	స్పై
సాయిరాం	సామజవరగమన
ఆదిత్య	రుద్రంగి
శ్రీనివాస	భాగ్‌సాలే
సుందర్	గ్యాంగ్‌లీడర్, సర్కిల్

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	100	బచ్చలికూర	2
వంకాయ	36		10
బెండకాయ	46	పాలకూర	3
పచ్చిమిర్చి	100		10
కాకర	80	చుక్కకూర	2
సొరకాయ	26		10
బీర	40	తోటకూర	2
దొండ	24		10
పొట్లకాయ	40	గోంగూర	2
చిక్కుడు	68		10
గోరుచిక్కుడు	46	మెంతికూర	5
క్యాబేజీ	20		20
క్యాలీఫ్లవర్	50	కొత్తిమీర	1
ఆలుగడ్డ	26		15
చామగడ్డ	46	పుదీన	1
క్యారెట్	56		15
క్యాప్సికం	76	-ఖమ్మం వ్యవసాయం	

ఇస్మార్ట్ బోధన..!

డిజిటల్ బోర్డులతో పాఠాలు

- ప్రభుత్వ బడుల్లో అత్యాధునిక పరిజ్ఞానం
- ఆసక్తిగా పాఠాలు వింటున్న విద్యార్థులు
- సామర్థ్యాల పెంపు సులభమైందంటున్న ఉపాధ్యాయులు



శాంతినగర్ పాఠశాలలో డిజిటల్ బోర్డుపై పాఠం బోధిస్తున్న ఉపాధ్యాయుడు

ఖమ్మం సహకారనగర్: రాష్ట్ర ప్రభుత్వం విద్యావ్యవస్థను మెరుగుపర్చేందుకు పాఠశాలల్లో సమకూర్చిన వసతులు.. నూతన విధానాలు విద్యార్థులకు చదువుపై ఆసక్తి పెంచేలా చేస్తున్నాయి. గతంలో అరకొర వసతుల నడుమ విద్యార్థులు చదువుకోగా.. ఇప్పుడు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం సకల సౌకర్యాలు కల్పిస్తోంది. దీనికి తోడు అత్యాధునిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకొస్తుండడంతో విద్యార్థులకు చదువుపై రోజురోజుకు ఆసక్తి పెంచడంతో పాటు సులభంగా పాఠాలు అర్థమవుతున్నాయని చెబుతున్నారు.

ఒక్కో పాఠశాలకు రూ.10 లక్షలు..

ఖమ్మం నగరం(ఖమ్మంఅర్బన్) పరిధిలో 20 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. తొలి విడతగా 11 పాఠశాలల్లో డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేయటంతో ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. దీని ద్వారా సుమారు ఐదు వేల మంది విద్యార్థులకు బోధన సాగుతోంది. ఒక్కో పాఠశాలకు సుమారు రూ.10 లక్షల వరకు కేటాయించి ఈ నూతన సౌకర్యాలు కల్పించారు. మన బస్తీ – మన బడిలో ఎంపికైన పాఠశాలల్లో తొలి విడతగా వీటిని అందుబాటులోకి తీసుకురాగా, మిగతా పాఠశాలలకు త్వరలోనే అందజేయనున్నారు.

ఇంటర్‌టచ్ స్క్రీన్లు..

ఉన్నత పాఠశాలల్లో 8, 9, 10వ తరగతి విద్యార్థులకు బోధించేందుకు గాను పాఠశాలల్లో ఇంటర్ టచ్ స్క్రీన్లు (డిజిటల్ బోర్డులు) ఏర్పాటుచేశారు. వీటిలో విద్యార్థుల బోధనకు కావాల్సిన పరిజ్ఞానాన్ని పొందుపర్చారు. కాగా, వీటిలో బోర్డుగానే కాకుండా డిజిటల్ స్క్రీన్‌గా ఉపయోగించే సౌలభ్యం ఉంది. ఈ మేరకు వీటి ద్వారా బోధనతో విద్యార్థులకు సులభంగా పాఠాలు అర్థవుతున్నాయని ఉపాధ్యాయులు చెబుతున్నారు. నేరుగా ఇంటర్‌నెట్ కనెక్ట్ అయి ఉండడంతో ఆన్‌లైన్ బోధన కూడా సులభతరమైంది.



రిక్కాబజార్ పాఠశాలలో బోధనపై ఆరా తీస్తున్న ఎంఈఓ శ్రీనివాస్

సులభంగా అర్థమవుతున్నాయి..



డిజిటల్ బోధన ద్వారా పాఠాలు సులభంగా అర్థమవుతున్నాయి. ప్రైవేట్ పాఠశాలల్లో మాదిరి మా బడిలో కూడా డిజిటల్ టీవీ ఏర్పాటుచేయడం ఆనందంగా ఉంది. కదిలే బొమ్మల ద్వారా పాఠాలు చెబుతుండడంతో ఎక్కువ కాలం గుర్తుండే అవకాశం ఉంది.

– కె.శ్రావ్య, 10వ తరగతి, శాంతినగర్ హైస్కూల్

ఆసక్తిగా వింటున్నాం



గతంలో కంటే ప్రస్తుతం చదువుపై ఆసక్తి పెరిగింది. డిజిటల్ టీవీ ద్వారా పాఠం వింటుండటం ఆసక్తిని కలిగిస్తోంది. కొత్త అంశాలు నేర్చుకోవాలనే భావన పెరుగుతోంది. వీడియోలు, బొమ్మల ద్వారా సబ్జెక్ట్ బోధిస్తుండడమే కాక సందేహాలు నివృత్తి చేస్తున్నారు.

– ఎం.డీ.అఫ్సర్, 8వ తరగతి, రిక్కాబజార్ పాఠశాల

సద్వినియోగం అవుతున్నాయి..

ఖమ్మం పరిధిలో 11 పాఠశాలలకు డిజిటల్ టీవీలు అందాయి. వీటి ద్వారా బోధన సాగిస్తుండగా.. పాఠశాలలకు వెళ్లి పరిశీలిస్తున్నాం. ఉపాధ్యాయులతో మాట్లాడి సూచనలు చేస్తున్నాం. డిజిటల్ విధానంతో బోధనతో విద్యార్థులకు పాఠాలు సులభంగా అర్థమవుతున్నాయి.

– ఎం.శ్రీనివాస్, ఎంఈఓ, ఖమ్మం అర్బన్

పార్టీని మరింత బలోపేతం చేయాలి

- జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్

ఖమ్మం సహకారనగర్: బీఆర్‌ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ అన్నారు. శనివారం ఖమ్మం నగరంలో మధిర నియోజకవర్గ స్థాయి పార్టీ యువజన విభాగం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీఆర్‌ఎస్ పాలనలో ప్రజా సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను యువజన విభాగం విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ సమావేశంలో యువజన విభాగం జిల్లా అధ్యక్షులు కృష్ణచైతన్య, మధిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోన నరేందర్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమల్‌రాజ్

పార్కులను పరిశుభ్రంగా ఉంచాలి

ఖమ్మంమయూరిసెంటర్: ప్రజలంతా పార్కులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కేఎంసీకి సహకరించాలని మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. నగరంలోని 33, 34 డివిజన్‌లలో ఆధునీకరించిన గోళ్లపాడు చానల్ ప్రాంతాన్ని మేయర్ శనివారం సందర్శించారు. ఈ మేరకు గోళ్లపాడు చానల్‌పై ఏర్పాటు చేసిన పార్కుల్లో వాకింగ్ చేసిన మేయర్ అక్కడ ఏర్పాటు చేసిన యోగా కేంద్రాన్ని సందర్శించి, అక్కడున్న వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. గోళ్లపాడు చానల్ ఆధునీకరణ వలన స్థానికులకు ఎంతో మేలు కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోట వీరభద్రం, రుద్రగాని ఉపేందర్, బసవ పున్నయ్య, డీసీసీబీ డైరెక్టర్ పునుకొల్లు రాంబ్రహ్మం ఉన్నారు.

విద్యార్థులకు స్టేషనరీ అందజేత

ఖమ్మం సహకారనగర్: ఖమ్మం సిటీ–4ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నగరంలోని ఖాజీపుర హైస్కూల్, ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు స్కూల్ కిట్స్, బ్యాగ్‌లు, నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లను మేయర్ పునుకొల్లు నీరజ పంపిణీ చేశారు. అదే విధంగా పాండురంగాపురం హైస్కూల్, బీకే బజార్ స్కూల్, ప్రకాశ్ నగర్ స్కూల్ తదితర పాఠశాలల్లో పుస్తకాలు, బ్యాగ్‌లు, నోట్స్‌లు పంపిణీ చేశారు. కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, ఆర్గనైజేషన్ సభ్యులు హరిప్రియ, వల్లపు దాసు, రోషిణి, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మంమయూరిసెంటర్: యోగా కేంద్రంలో స్థానికులతో మేయర్ పునుకొల్లు నీరజ

చికిత్స అందించే చోటే అపరిశుభ్రం!



ఇన్‌పేషెంట్ వార్డుల వద్ద పేరుకుపోయిన మురుగు

ఖమ్మం వైద్యవిభాగం: సీజనల్ వ్యాధుల కాలం ప్రారంభమైంది. ఇప్పుడిప్పుడే వర్షాలు కురుస్తుండటంతో వ్యాధుల వ్యాప్తి పెరుగుతోంది. అక్కడక్కడ విషజ్వరాలు వెలుగు చూస్తున్నాయి. ఖమ్మం జనరల్ ఆస్పత్రిలో జ్వరపీడితులు సంఖ్య పెరుగుతోంది. అలాగే వివిధ రకాల వ్యాధులతో చేరే వారితో ఇన్‌పేషెంట్ సేవలు పెరిగాయి. అయితే వివిధ రకాల వ్యాధులు, శస్త్ర చికిత్సలకు సేవలు అందించే చోటనే అపరిశుభ్ర వాతావరణం చోటు చేసుకుంటోంది. ఆస్పత్రిలోని ఇన్‌పేషెంట్ వార్డుల వద్ద పారిశుధ్యం అధ్వానంగా తయారైంది. మురుగు పేరుకుపోయి, చెత్తా చెదారం చేరి దుర్గంధం వెదజల్లుతోంది. అధికారుల పట్టింపు కరువవ్వటంతో రోగులకు తిప్పలు తప్పట్లేదు.

'సర్వజ్ఞ'లో మెహందీ వేడుకలు



వేడుకల్లో విద్యార్థులు, యాజమాన్యం

ఖమ్మం సహకారనగర్: నగరంలోని సర్వజ్ఞ పాఠశాలలో శనివారం మెహందీ వేడుకలను ఘనంగా నిర్వహించినట్టు డైరెక్టర్లు ఆర్‌వీ.నాగేంద్రకుమార్, నీలిమలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.మానస, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

'ప్రియదర్శిని'లో వ్యక్తిత్వ వికాసంపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఖమ్మంరూరల్: మండలంలోని పెదతండాలో గల ప్రియదర్శిని ఇంజనీరింగ్ మహిళా కళాశాలలో శనివారం విద్యార్థినిలకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయవాడకు చెందిన వినశ్చలానందాజీ మహారజ్ బేలూరు మఠ్ విద్యార్థినిలకు స్వామి వివేకానంద జీవిత విశేషాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ అట్లూరి. వెంకటరమణ, ప్రిన్సిపాల్ డాక్టర్ బి. గోపాల్, హెచ్ఓడీలు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ ఏర్పాటుచేయాలి



పోస్టు కార్డులతో సంఘం నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సీఎం కేసీఆర్‌కు పోస్టుకార్డులతో వినతి కార్యక్రమాన్ని శనివారం మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల గాంధీ, ట్రస్ట్ బోర్డు కార్యదర్శి కనిశెట్టి నర్సయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా నగరంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ...రాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల మంది జనాభా ఉన్న నిరుపేదల సంక్షేమానికి ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతీ ఏడాది 5వేల కోట్లు నిధులను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతీజిల్లాలో మున్నూరు కాపు విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్ కోసం ఎకరం స్థలం కేటాయించి, రూ.2 కోట్లు నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో కుమ్మరి వెంకటకోటయ్య, శ్రావణం శ్రీనివాసరావు, రామస్వామి, చిన సీతయ్య, మోగిలిశెట్టి వెంకటేశ్వర్లు , రాంప్రసాద్, కృష్ణప్రసాద్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

'అరవింద'లో హరితహారం



మొక్క నాటుతున్న డైరెక్టర్ గౌస్‌పాషా మహ్మద్

ఖమ్మం సహకారనగర్: నగరంలోని అరవింద హైస్కూల్‌లో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ అంజాద్ ఖాన్, డైరెక్టర్ గౌస్‌పాషా మహ్మద్‌లు తెలిపారు. శనివారం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటటం వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. అనంతరం హరితహారం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డీన్ నాగేశ్వరరావు, ఇన్‌చార్జ్ కుమారి, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు

ఖమ్మం సహకారనగర్: టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో సోమవారం నుంచి ఉదయం 6గంటల నుంచి 7 గంటల వరకు నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాలులో యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్.అఫ్జల్‌హసన్, ఆర్‌వీఎస్ సాగర్‌లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ యోగా గురుజీ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో యోగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, యోగా శిక్షణను ఉద్యోగులతో పాటు అధికారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిక్షణ తరగతులకు వచ్చే వారు మ్యాట్, దుప్పటి, వాటర్ బాటిల్ వెంట తీసుకొని రావాలని సూచించారు.

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు

నేలకొండపల్లి: మండలంలోని గువ్వలగూడెంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. యంఎస్‌పీ జిల్లా కో కన్వీనర్ వంగూరి ఆనందరావు సంఘం పతాకంను ఆవిష్కరించారు. తోళ్ల సురేష్, వంగూరి మహేష్, వీరబాబు, మోహన్‌రావు, నాగయ్య, బాలకృష్ణ, వెంకమ్మ, బుచ్చమ్మ, ఎల్లమ్మ పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన పాలకులు

నేలకొండపల్లి: గత ఎన్నికలకు ముందు మోదీ, కేసీఆర్ ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక విస్మరించారని కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవీరెడ్డి విమర్శించారు. మండల కేంద్రంలో శనివారం పర్యటించిన ఆమె చిరువ్యాపారులతో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు. అనంతరం ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను పరామర్శించారు. నాయకులు మీసా ముత్తయ్య, దండా సత్యనారాయణ, కె.హన్మంతరావు, వడ్డె జగన్, గురునాథం, కరుణాకర్, నవీన్, బండారుపల్లి శ్రీనివాసరావు, అద్దంకి కోటయ్య, తిరుమలేష్ పాల్గొన్నారు

వసతిగృహంలో ప్రవేశాలకు ఆహ్వానం

కూసుమంచి: కూసుమంచిలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వసతిగృహం సంక్షేమాధికారి జి.వినోద శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 3 నుండి 10వ తరగతి చదివే ఎస్సీ విద్యార్థినులకు ఈ అవకాశం ఉందని, ఆసక్తి గలవారు ఆధార్‌కార్డు, టీసీ, స్టడీ సర్టిఫికెట్, ఫొటోలతో వసతిగృహంలో సంప్రదించాలని కోరారు.


దాడి ఘటనపై కేసు

కూసుమంచి: దాడిఘటనపై శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గట్టుసింగారం గ్రామానికి చెందిన కొత్తా సైదులు శుక్రవారం పొలంలో పెసలు చల్లుతుండగా అదే గ్రామానికి చెందిన కొత్తా నాగేశ్వరరావు, అతని అక్క మార్గం లింగమ్మ అడ్డుకుని దాడిచేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై రమేష్‌కుమార్ తెలిపారు.


కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె

తమ సమస్యలు పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె కొనసాగుతోంది. ఈ మేరకు శనివారం పలు పార్టీలు, సంఘాల నాయకులు సమ్మెకు మద్దతు తెలిపారు. తక్షణమే కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



తిరుమలాయపాలెం: సమ్మెకు మద్దతు తెలుపుతున్న న్యూడెమోక్రసీ నాయకులు



ఖమ్మంరూరల్: సంఘీభావం తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు



కూసుమంచిలో ఇఫ్టూ, సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు..

చిరస్మరణీయుడు వైఎస్సార్..

కామేపల్లి(కారేపల్లి): దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ చిరస్మరణీయుడని పలువురు నాయకులు అన్నారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండలంలోని ముచ్చర్ల, కామేపల్లి గ్రామాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముచ్చర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి , మండలాధ్యక్షులు గింజల నరసింహారెడ్డి లు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కామేపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో దమ్మాలపాటి సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, అప్పన పిచ్చయ్యలు వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. దేవ్వళ్ల రామకృష్ణ, రాంచందర్, బాలునాయక్,కిన్నెర నాగయ్య, అర్జున్, సిరిపురం కోటయ్య, రవి, గాడిపల్లి సైదులు, కోలా వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీరామ్, నరసయ్య, విశ్వనాథం, రమేష్, జక్కంపూడి వెంకటేశ్వర్లు, శబరినాథ్, తిరుపతయ్య పాల్గొన్నారు.

నేలకొండపల్లి: తెలంగాణలో రాజన్న రాజ్యం వైఎస్సార్‌టీపీ తోనే సాధ్యమని పార్టీ డివిజన్ నాయకులు రావెళ్ల కృష్ణారావు అన్నారు. మండలంలోని మోటాపురం గ్రామంలో మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వాసు, సురేష్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: మండలంలోని పిండిప్రోలు గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజశేఖర్ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు సాగర్‌రెడ్డి, రాయిండ్ల వెంకన్న, రావూరి యాకూబ్‌రావు, దొడ్డ గురవయ్య, భిక్షమయ్య, నాగయ్య, బ్రహ్మయ్య, బత్తుల రమేష్, చామకూరి సాయి, మల్సూర్, రవి, శ్రీకాంత్, వీరన్న, మహేష్ పాల్గొన్నారు.

ఖమ్మంమయూరిసెంటర్: రాపర్తినగర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి ఆయన అభిమాని లక్కినేని సుధీర్‌బాబు రాపర్తినగర్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కూసుమంచి: మండలంలోని గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన పేదలకు అందించిన సంక్షేమ పథకాలను గుర్తుచేసుకున్నారు.

రఘునాథపాలెం: మండలకేంద్రంలో మాజీ సర్పంచ్ తమ్మినేని నాగేశ్వరరావు, బూడిదంపాడులో తుమ్మలపల్లి నర్సింహారావు వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. సూదగాని గోపయ్య, కొత్త కొమరయ్య, మాలోతు వీరునాయక్, ఎ.సూరయ్య, భూక్యా వెంకన్న, సురభి నాగేశ్వరరావు, డి.మాధవరావు పాల్గొన్నారు. కోటపాడు గ్రామంలో వైఎస్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. సర్పంచ్ బాతుల రమణా సుధాకర్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కొంగర నరేష్, నాయకులు కొంటిముక్కల నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ చల్లా పుల్లయ్య, ఖాజామియా, సామేలు, టి.వెంకన్న, తగరం ఉప్పలి, భాస్కర్, సలీం, షబ్బీర్, కోటయ్య, లింగయ్య, ఉపేంద్రాచారి పాల్గొన్నారు.



కామేపల్లి(కారేపల్లి): వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



ఖమ్మంరూరల్: కేక్ కట్ చేస్తున్న వైఎస్ షర్మిల



నేలకొండపల్లి: మోటాపురంలో..



ఖమ్మంమయూరిసెంటర్: నివాళులర్పిస్తున్న లక్కినేని సుధీర్‌బాబు, తదితరులు



రఘునాథపాలెం: కేక్ కట్ చేస్తున్న నాయకులు



తిరుమలాయపాలెం: పిండిప్రోలులో..



కూసుమంచి: గట్టుసింగారంలో..